గురువారం జులై 8, 2010

ఈనాడు

# విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులతో ప్రిన్సిపల్, అధ్యాపకులు

**భీమవరం విద్యావిభాగం, న్యూస్‌టుడే:** ఇటీవల కాకినాడ జేఎన్‌టీయూ నిర్వహించిన ప్రథమ సంవత్సరం బీటెక్ పరీక్షల్లో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారని విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ దశిక సూర్యనారాయణ తెలిపారు. తమ విద్యార్థులైన ఎన్.బాలశ్రీనివాసగుప్త 94 శాతం, టి.సాయికృష్ణభరత్ 93 శాతం, బి.ప్రణతి 91 శాతం మార్కులు సాధించి కళాశాలలో మొదటి మూడు స్థానాల్లో నిలిచారన్నారు. అనేకమంది విద్యార్థులు 85 శాతం కన్నా ఎక్కువ మార్కులు సాధించారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ కె.వి.విష్ణురాజు, వైస్‌ఛైర్మన్ రవిచంద్రన్, సెక్రటరీ కృష్ణంరాజు, డైరెక్టర్ డాక్టర్ డి.ఆర్.రాజు, జనరల్ మేనేజర్ ప్రసాదరాజు, అధ్యాపకులు అభినందించారు.

వార్త

# బిటెక్ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

**భీమవరం అర్బన్, జూలై 7, ప్రభాతవార్త**

జెఎన్‌టియు కాకినాడ గత నెల నిర్వహించిన బిటెక్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని స్థానిక విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ దశిక సూర్యనారాయణ బుధవారం తెలిపారు. విద్యార్థులు ఎన్.బాలశ్రీనివాసగుప్త 94 శాతం, టి.సాయికృష్ణభరత్ 93 శాతం, బి.ప్రణతి 91 శాతం మార్కులు సాధించి కళాశాలలో వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారన్నారు. అనేక మంది విద్యార్థులు 85 శాతంకన్నా ఎక్కువ మార్కులు సాధించారని ఆయన తెలిపారు. కళాశాల యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ, అత్యున్నత ప్రమాణాలు కలిగిన బోధనా సిబ్బంది,మంచి క్రమశిక్షణ ఈ ఫలితాల సాధనకు దోహదపడ్డాయన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల ప్రతిభకు మెచ్చి యాజమాన్యం ప్రోత్సాహక బహుమతులను అందజేస్తుండటం మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిగా ఉందన్నారు. ఛైర్మన్ కెవి.విష్ణురాజు, వైస్‌ఛైర్మన్ రవిచంద్రన్, కార్యదర్శి కృష్ణగంగరాజు, డైరెక్టర్ డాక్టర్ డిఆర్.రాజు, జీఎం ప్రసాదరాజు విద్యార్థులను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ దశిక సూర్యనారాయణ

ఆంధ్రజ్యోతి

# బీటెక్ ఫలితాల్లో 'విష్ణు' విద్యార్థుల ప్రతిభ

భీమవరం అర్బన్, జూలై 7 (ఆన్‌లైన్): విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ వారి విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు జూన్ 2010 లో జెఎన్‌టియూ కాకినాడ నిర్వహించిన మొదటి సంవత్సరం బీటెక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దశిక సూర్యనారాయణ తెలిపారు. పరీక్షా ఫలితాల్లో బాల శ్రీనివాస్‌గుప్త 94 శాతం టి.సాయికృష్ణాభరత్ 93 శాతం పి.ప్రణతి 91 శాతం మార్కులు సాధించి కళాశాలలో మొదటి మూడుస్థానాల్లో నిలిచారని అన్నారు. అనేక మంది విద్యార్థులు 85 శాతం పైగా మార్కులు సాధించారని అన్నారు. వారికి ప్రోత్సాహక బహుమతులను అందచేశామని అన్నారు. కళాశాల స్థాపించిన అనతికాలంలోనే మంచి ఫలితాలు సాధించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఛైర్మన్ కె.వి.విష్ణురాజు, వైస్ ఛైర్మన్ రవీంద్ర, సెక్రటరీ కృష్ణగంగరాజు, డైరక్టర్ డాక్టర్ డి.ఆర్.రాజు విద్యార్థులను అభినందించారు.

ఆంధ్రప్రభ

# బిటెక్ ఫస్ట్‌ఇయర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు

**భీమవరం, జూలై 7 (కె.ఎన్.ఎన్)** స్థానిక విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు జెఎన్ టియు జూన్ 2010 లో నిర్వహించిన మొదటి సంవత్సరపు బిటెక్ ఫరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డా దశిక సత్యనారాయణ తెలిపారు. తమ విద్యార్థులు సాధించిన ఉత్తమ ఫలితాల గురించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ విద్యార్థులైన ఎన్ బాలశ్రీనివాసగుప్త 94 శాతం, టి సాయికృష్ణ భరత్ 93 శాతం, బి ప్రణతి 91 శాతం సాధించి కాలేజీలో మొదటి మూడు స్థానాలలో నిలిచారని, అనేక మంది విద్యార్థులు 85 శాతం కన్నా ఎక్కువ మార్కులు సాధించారని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల ప్రతిభకు మెచ్చి వారికి ప్రోత్సాహకరమైన బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ విష్ణురాజు, వైస్ ఛైర్మన్ రవిచంద్రన్, సెక్రటరీ కృష్ణగంగరాజు, డి ఆర్ రాజు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.